క్లుప్తంగా

నిత్యావసర సరుకుల పంపిణీ



కాజ(మొవ్వ): ఇటీవల విజయవాడలో సంభవించిన వరదకు గురైన సింగినగర్, పరిసర ప్రాంతాల వారికి మొవ్వ మండలం కాజ మట్ల మాలపల్లికి చెందిన జై భీమ్ సహాయ ఫౌండేషన్ బియ్యం, నిత్యావసరాలను మంగళవారం పంపిణీ చేసింది. రూ.55,680 విలువ గల దుస్తులు, నిత్యావసరాలు, బియ్యం అందజేశారు. ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన గ్రామస్తులకు ఫౌండేషన్ సభ్యులు అభినందలు తెలిపారు. వాసి నాగేంద్రబాబు, దగాని కృష్ణ, మాతంగి రాజేష్, మాదాసి అఖిల్ వస్తువులను పంపిణీ చేశారు.

సంక్షేమ పాలనే లక్ష్యం



పామర్రు: పామర్రు మండల పరిషత్ ఏర్పడి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక కార్యాలయంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలన్నారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, రత్నకుమారి, రాజ్యలక్ష్మి, నాంచారయ్య, ఎంపీడీఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ ప్రమీళ పాల్గొన్నారు.

నీటి ప్రవాహక నిరోధాలను తొలగించండి

ఉరుటూరు(పామర్రు): ఉరుటూరు గ్రామ పరిధిలో ఉన్న పామర్రు డ్రెయిన్ నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్న కారణంగా డ్రెయిన్ నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి. డ్రెయిన్‌లోని మురుగు నీటి ప్రవాహానికి వేసిన అడ్డాల కారణంగా నీరు దిగువనకు ప్రవహించడం లేదు. దీంతో డ్రెయిన్ పక్కనే ఉన్న ఇళ్లలోకి, ఖాళీ స్థలాలలోకి నీరు చేరుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం కారణంగా ఆ ప్రదేశాలు దోమలకు ఈగలకు, పందులకు ఆలవాలంగా మారుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పామర్రు డ్రెయిన్‌పై ఉన్న అడ్డంకులను తొలగించి మురుగునీరు దిగువనకు పోయేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమాజ సేవ ఒక బాధ్యత



గుడివాడ టౌన్: సమాజసేవ సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఏఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో భూగోళానికి నష్టం ఏర్పడుతుందన్నారు. ప్లాస్టిక్‌ని నియంత్రిస్తూ వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ పద్మజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.జేసుబాబు, ఎ.గ్రీష్మ, ఎన్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పాలన



పమిడిముక్కల: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు ఎంపీపీ కాసాని వేద సుప్రజ పేర్కొన్నారు. మండల పరిషత్ పాలకవర్గం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీలను ఎంపీపీ సత్కరించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య పాల్గొన్నారు.

చరిత్ర మూలాలు తెలుసుకోవాలి

కైకలూరు: చరిత్ర మూలాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని విజయవాడ సీఆర్ఆర్, సీవీఆర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ బి.ప్రకాశం అన్నారు. ఎస్థానిక వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిపార్ట్‌మెంటు ఆఫ్ హిస్టరీ విద్యార్థులు అతిథి అధ్యాపక ఉపన్యాసం మంగళవారం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొడ తెగులు నివారిస్తే అధిక దిగుబడులు

పామర్రు: ప్రస్తుతం వరి సాగులో ఉన్న పొడ తెగులును నివారిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.పద్మావతి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో పొలం పిలుస్తోంది కార్యక్రమం బ్రోచర్లను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం పామర్రు, ఉరుటూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పొడ తెగులు నివారణకు హెక్సాకొనజోల్ రెండు మిల్లి లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. జిల్లా రిపోర్సు సెంటర్ డీటీసీ కె.జ్యోతిరమణ, ఏఆర్ఎస్ ఉయ్యూరు శాస్త్రవేత్త శైలజ రాణి, పామర్రు ఏడీఏ స్వర్ణలత, వెటర్నరీ వైద్యులు సునీల్, ఉద్యాన శాఖ అధికారి కీర్తి, పామర్రు ఏఓ శివనాగరాణి, డీఆర్‌సీ ఏడీఏ కె.శ్రీనివాసరావు, ఏఓ బి పద్మజ, వీఏఏ కిరణ్ పాల్గొన్నారు.



పామర్రులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి పద్మావతి



పెదసనగల్లు పొలంబడిలో పాల్గొన్న అధికారులు, రైతులు

సుడి దోమల నివారణకు చర్యలు

పెదసనగల్లు(మొవ్వ): సుడి దోమల నివారణకు ఫాస్ఫోఫాస్ మందుని వాడవద్దని, దీని వలన దోమ ఉద్ధృతి పెరుగుతుందని మొవ్వ ఏడీఏ ఎస్ శ్యామల రైతులకు సూచించారు. మొవ్వ మండలం పెదసనగల్లు, అయ్యంకి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వరిలో వచ్చే చీడ, పీడల నివారణ, ఈ–క్రాప్ నమోదు ఆవశ్యకత, పంటల బీమా పథకం, వ్యవసాయ యాంత్రికరణలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోపాల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ బి.సుధాకర్, ఏఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి.నవీన్, ఏఓ శివ ప్రసాద్, వీఏఏ జేన్ చక్రవర్తి పాల్గొన్నారు.



అంగలూరులో రైతులకు అవగాహన పరుస్తున్న ఏఓ సునీల్



తామరకొల్లులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు, రైతులు

రైతులు అవగాహన

ముదినేపల్లి రూరల్: పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వ్యవసాయాధికారులు అందజేస్తున్న సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి, ఏఓ వేణుమాధవ్ అన్నారు. మండలంలోని శ్రీహరిపురం, సింగరాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించి మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమాల్లో శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు, స్థానిక వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని కానుకొల్లు, లింగాల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలలో రైతులకు అందజేసే కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు జి.వెంకటమణి, ఏఓ జరీనా, మత్స్య శాఖ అధికారి రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కాంతమ్మ, నాగవిజయ, సర్పంచ్ థామస్ పాల్గొన్నారు.

సాంకేతికతను చేరువ చేసేందుకే..

గుడ్లవల్లేరు: ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరువ చేసేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతుల చెంతకు వస్తున్నామని ఏఓ ఎల్.సునీల్ తెలిపారు. అంగలూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధ సంస్థల పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశు వైద్యాధికారి జె.చింతయ్య, గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్ పాల్గొన్నారు.



ముదినేపల్లి మండలంలో మాట్లాడుతున్న ఏడీ

కైకలూరులో..

కైకలూరు: రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అలవర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్.దివ్య చెప్పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వింజరం, తామరకొల్లు గ్రామాల్లో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు భత్రాజు శివాజీ, కట్టా నాగరాజుగౌడ్, ఎంపీటీసీ బుర్ల నాగరాజు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భవిత, పశువైద్యులు ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

గుడివాడరూరల్: వరిసాగులో వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ కె.జ్యోతి రమణి పేర్కొన్నారు. మండలంలోని లింగవరం, వలివర్తిపాడులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏఓ బి.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సలహాలు, సూచనలు పాటించి పంటలో అధిక దిగుబడి వచ్చేలా కృషి చేయాలన్నారు. అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఓ డిఆర్‌సి బి.పద్మజ, వెటర్నరీ వైద్యుడు వి.హనుమంతరావు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పమిడిముక్కల: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. గుర్రాల్లంక, కపిలేశ్వరపురం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. వరిపొలాల్లో చీడపీడల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉయ్యూరు చెరకు పరిశోధనా స్థానం కీటకశాస్త్ర విభాగ సీనియర్ శాస్త్రవేత్త సుధారాణి రైతులకు విపులంగా వివరించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో రైతులతో కలిసి పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఓ గణేస్‌రెడ్డి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పమిడిముక్కల: ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం జరిగిన మా మంచి ప్రభుత్వం గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ముళ్లపూడి సునీత, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నరేష్, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీడీఓ విఠల్‌పాల్ పాల్గొన్నారు.



పొలంబడి పిలుస్తోంది పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేయించుకుని స్వామిని దర్శించుకున్నారు. పాలపాంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించారు. పలువురు తమ పిల్లలకు అన్నప్రాసనలు చేయించారు. సహాయ కమిషనర్ నేల సంధ్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రఘురామకృష్ణంరాజు క్షమాపణ చెప్పాలి

ముదినేపల్లి రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫ్లెక్సీ చింపివేసిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తక్షణమే క్షమాపణ చెప్పాలని మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు భూపతి నాగేంద్ర డిమాండ్ చేశారు. మండలంలోని చిగురుకోటలో మంగళవారం ఆయన మాట్లాడుతూ అధికార మదంతో దళితులను చిన్నచూపు చూస్తూ అంబేద్కర్‌ను అవమానించే సాహసం చేయడం తగదన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేకుంటే నిరసన కార్యక్రమాలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

చింతపాడు హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

మండవల్లి: చింతపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించి అనంతరం సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రవికుమార్, రోజారాణి, సుబ్బారావు, నోబెల్, రామాంజనేయులు, శంకర్, నగేష్, లక్ష్మి కాంతం, శరత్, కళ పాల్గొన్నారు.

డీఎన్నార్‌కు అభినంధనలు


కైకలూరు:వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను మండలంలోని రాచపట్నం గ్రామానికి చెందిన పార్టీ అభిమానులు, నాయకులు అభినందించారు. ఏలూరు రోడ్ పార్టీ కార్యాలయం వద్ద ఆయనకు పూలమాల వేసి సత్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఈదా మురళీకృష్ణ, శ్యామలరావు, బాలాజీ, కృష్ణ, పరుశురాముడు, మాణిక్యాలరావు, ముసలయ్య, వాసు, సన్నీ, నాగరాజు, మంగారావు, జయకుమార్, నాని పాల్గొన్నారు.



డీఎన్నార్‌ను సన్మానిస్తున్న రాచపట్నం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

వరద బాధితులకు రూ.95 లక్షల విరాళం

కైకలూరు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి కైకలూరు నియోజకవర్గం నుంచి సేకరించిన రూ.95 లక్షల చెక్కును తాడేపల్లి సచివాలయంలో సీఎం చంద్రబాబుకు కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. సాయం చేయటానికి ముందుకొచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కామినేని

సంక్షిప్త వార్తలు

■ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై దృష్టి

గుడివాడరూరల్: మండలంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలని మండల ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఇల్లు–మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మండలంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

■ వరద బాధితులకు రూ.50 వేల సాయం

కురుమద్దాలి(పామర్రు): గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు వరద బాధితుల సహాయార్థం రూ.50 వేలను మంగళవారం పామర్రు ఎమ్మెల్యే కుమార్‌రాజాకు అందజేశారు. వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సాయం అందజేయాలని సంఘాల సభ్యులు కోరారు.

■ దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కలిదిండి (కైకలూరు): దోమలు కుట్టకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కైకలూరు సబ్ యూనిట్ ఆఫీసర్ పీఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. కలిదిండి మండలం పడమటిపాలెం శివారు బంకుపేట, కోరుకొల్లు, కలిదిండి పీహెచ్‌సీల పరిధిలో సున్నంపూడి, కొండంగి, మూలలంక గ్రామాల్లో దోమల నివారణ ఎబెట్ మందును మంగళవారం పిచికారీ చేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పడమటిపాలెం సర్పంచ్ సానా మీనా సరస్వతీ, నాయకులు అర్జునరావు, రాజేష్ పాల్గొన్నారు.

■ బాబోయ్ కుక్కలు

పామర్రు: నియోజకవర్గంలో నిత్యం ఎక్కడో ఒకచోట కుక్క కాటుకు ప్రజలుగురైన సంఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం స్థానిక అసీసీ హైస్కూల్ ఎదురుగా విద్యుత్ ఉద్యోగిని ఓ కుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. జమీగొల్వేపల్లి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటోందని వెంటనే వాటిని తరలించాలని పాస్టర్ కొమ్ముకూరి యేసుదాసు మంగళవారం తెలిపారు. గత రాత్రి నలుగురిని, మంగళవారం ఎనిమిది మందిని కుక్కలు కరిచాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

■ రిజిస్ట్రార్‌కు అభినందనలు

పామర్రు: కృష్ణా జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలను స్వీకరించిన ఎంఎస్‌జీకె మూర్తిని పామర్రు మండల దస్తవేజుల లేకరుల సంఘ సభ్యులు మంగళవారం అభినందించారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో నాన్ జ్యూడిషియల్ స్టాంప్ సప్లైని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర నాయకులు సుబ్బారావు, లేకరులు లక్ష్మీరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్, రాము, మురళీకృష్ణ, సాయిబాబు, అంకారావు, బెనర్జీ పాల్గొన్నారు.

■ కొండలమ్మ ఆలయ ఈఓ బాధ్యతల స్వీకరణ

గుడ్లవల్లేరు: కొండలమ్మ అమ్మవారి ఆలయ ఈఓగా ఆకుల కొండలరావు తన కార్యాలయంలో మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

కోసూరు(మొవ్వ): మొవ్వ మండలం కోసూరు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు డొక్కు భూలక్ష్మి, ఎంఈఓ శ్రీలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ గొరిపర్తి శ్రీలత, పాఠశాల హెచ్ఎం బి.నాగమణి ఈ పోటీలను ప్రారభించారు. తొలి రోజు మండలంలోని తొమ్మిది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాల బాలికలు అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ వాలీబాల్, చెస్, యోగా పోటీల్లో పాల్గొన్నారు. మండల స్పోర్ట్స్ ఇన్‌చార్జి కే కృష్ణమోహన్, పీడీలు రామారావు, కే నాగశివ, బసవయ్య, మనోహరి, వర్మ, రాజశేఖర్ సహకరించారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ఆలయాలను శుభ్రం చేయండి

మచిలీపట్నం ఎంపీ బాలశౌరి

పమిడిముక్కల: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా ఆలయాలను శుభ్రం చేయడం, భక్తితో ఆలయాలను సందర్శించాలని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు. మంటాడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో శాంతిహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ టీటీడీ లడ్డూ ప్రసాదంలో పవిత్రత లేదని పవన్ కల్యాణ్ దీక్ష చేపట్టారన్నారు. కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని, ఆలయ మెట్లను శుభ్రం చేశారని తెలిపారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, జనసేన మండల అధ్యక్షుడు సనకా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మంటాడలో నిర్వహించిన శాంతిహోమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

దేశ భవిష్యత్‌లో యువత భాగస్వామ్యం

గుడ్లవల్లేరు: నేటి యువతను దేశ భవిష్యత్‌లో భాగస్వామ్యం చేసేందుకు వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించాలని భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ అన్నారు. గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీలో మంగళవారం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆవతరణ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసేందుకే విద్యార్థులను ఆయా కళాశాలల్లో ఎన్ఎస్ఎస్‌లో భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. తమ స్వగ్రామం సింగలూరును దత్తత తీసుకుని అక్కడి గ్రామస్తుల సంయుక్త సహకారంతో అభివృద్ధి చేయటం సుసాధ్యమైందన్నారు. ఆయన్ను కాలేజీ యాజమాన్యం మెమెంటో అందించి సన్మానించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.నవీన్‌కుమార్, కార్యాలయ సూపరెంటెండెంట్ జి.సోమరాజు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధి వి.ఎల్.వినోద్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



డాక్టర్ శ్యామ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు

స్వీట్స్ దుకాణాలపై విజిలెన్స్ కేసులు

కైకలూరు: నిబంధనలు పాటించని నాలుగు స్వీట్స్ దుకాణాలపై విజిలెన్సు అధికారులు మంగళవారం కేసులు నమోదు చేశారు. కైకలూరులో వివిధ స్వీట్స్ షాపులలో కృత్రిమ రంగులు కలుపుతున్నారని ఏలూరు రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి వి.శ్రీరాంబాబుకు అందిన సమాచారం మేరకు ఆయన ఆదేశాలతో విజిలెన్స్, ఆహార తనిఖీ, లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. స్థానిక శ్రీ శ్యామల స్వీట్స్, శ్రీ నాగశ్రీ స్వీట్స్ అండ్ బ్యాకరీ, ఎస్ఆర్ఎస్ స్వీట్స్, వెంకట శ్యామల స్వగృహ ఫుడ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. కొన్ని తినుబండారాల నాణ్యతను పరిశీలించడానికి శాంపిల్స్ సేకరించి లాబోరేటరీకి పంపించారు. ఫుడ్ ప్యాకింగ్ సర్టిఫికెట్ లేనట్లు గుర్తించిన లీగల్ మెట్రాలజీ అధికారులు షాపులపై కేసులు నమోదు చేశారు. విజిలెన్ తహసీల్దారు బి.కన్యాకుమారి, విజిలెన్స్ ఏఓ పి. సురేష్, ఆహార తనిఖీ అధికారి కావ్యారెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి వాసుదేవరావు పాల్గొన్నారు.



స్వీట్ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

శ్రీకాళహస్తి కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పించాలి

గుడివాడ టౌన్: పట్టణ శివారు లోని శ్రీకాళహస్తి కాలనీకి తాగునీటి సౌకర్యం వెంటనే కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఆయనవిలేకరులతో మాట్లాడారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) తన సొంత నిధులతో ట్యాంకర్‌ల ద్వారా నీటి ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదో రెండు ట్యాంకులు నీటిని పంపుతున్నారని తెలిపారు. అవి చాలక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 రోజులకే పైప్ లైన్ కలుపుతామని నాయకులు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 100 రోజులైనా ఈ విషయాన్ని పట్టించుకోలేదని, తక్షణమే పైప్ లైన్ కలిపి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు భవానీ, సరస్వతి, ఎండీ హసీనాబేగం, బేబీరాణి, ఆర్. కొండ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌సీపీ రెడ్డి

ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్

గుడివాడ: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా జేఎన్‌టీయూ కల్పించింది. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ ధ్రువీకరణపత్రాన్ని కళాశాల కరస్పాండెంట్ వి.కోదండ రామయ్యకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు, డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణపత్రాన్ని అందజేస్తున్న వైస్ చాన్స్‌లర్ మురళీకృష్ణ

పార్టీలకతీతంగా అభివృద్ధి

పెదపారుపూడి: మండలంలో ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి కావటంతో మండలంలో సుమారు రూ.కోటిగా పైగా అభివృద్ధి పనులు చేసినట్లు ఎంపీపీ గోగం సురేష్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు.
ఎంపీపీగా పదవి చేపట్టిన దగ్గర నుంచి పార్టీలకతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.